క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు బి.కల్యాణ్‌చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బొమ్మలరామారం : రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చాలా రోజులుగా ఆందోళనలు, నిరసనలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. అనంతరం సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్‌ల సమాఖ్య అధ్యక్షుడు ధశరధ నాయక్, ఉపాధ్యక్షుడు శివ కుమార్, నాయకులు తాడెం అరుణ అంజనేయులు, ప్రకాష్, రవి, రాజు, మంగమ్మ, బాల్‌రాజ్, పద్మ, యాదగిరి, టను నాయక్ పాల్గొన్నారు.

నేడు కంటి వెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో చేనేత డై హౌజ్‌లో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటి పన్ను చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : ఇంటి, వాణిజ్య పన్నులను చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటితో 2022–23 ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని ఆ తరువాత 2శాతం వడ్డీతో పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలంతా పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

రెడ్‌క్రాస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూరుకు చెందిన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డిని, డైరెక్టర్లు సోమనర్సింహా చారి, కె.ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డిలను గురువారం రైతు బంధు మండల కోఆర్డినేటర్ తీపిరెడ్డి మేఘారెడ్డి, మాజీ సర్పంచ్ చింతల విజయబాస్కర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ యూత్ జిల్లా అధ్యక్షులు బీసు మత్స్యగిరి, ప్రతినిధులు పోచం యాదగిరి, తమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



వీధులను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

బీబీనగర్: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ రవికుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల గురుకుల సైనిక్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులు విద్యా, ఉపాధిపై ఇంటింటి సర్వే నిర్వహించారు. వీధులను శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రుూన్సి, ఆర్గనైజర్ సంతోష పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : మండలకేంద్రంలోని రామాలయంలో వచ్చే నెల 6వ తేదీన నిర్వహించనున్న హనుమాన్ మహావీర్ జయంతి వాల్ పోస్టర్‌ను గురువారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, వెంకటరమణా రెడ్డి, శివకుమార్, కిష్టయ్య, మత్స్యగిరి, శ్రీకాంత్ ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన జన్ను

చండూరు : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎండీ జన్ను తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డెపల్లి భాస్కర్ సాగర్, అనంత నర్సింహా, దేవా, బొమ్మకంటి శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



భువనగిరి : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



భువనగిరి : గోవింద క్షేత్రంలో రాములోరి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



చౌటుప్పల్ : ఉత్సవమూర్తులను తీసుకుని వస్తున్న ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు



మోత్కూరు : ధర్మాపురంలో..



భూదాన్‌పోచంపల్లి : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి



రామన్నపేట : సిరిపురంలో భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



ఆలేరురూరల్ : కొల్లూరులో..



బొమ్మలరామారం : మైలారంలో..



యాదగిరిగుట్ట రూరల్: మైలార్‌గూడెంలో ..



భువనగిరి : కన్యకాపరమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



తుర్కపల్లిలో..

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండలవ్యాప్తంగా గురువారం శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని17 వార్డు పరిధిలో గల కన్యక పరమేశ్వరాలయం, 1, 15వ వార్డుల్లో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయం, పట్టణ శివారులోని మాస్‌కుంట సమీపంలో గల శ్రీ ఆంజనేయ స్వామి సహిత శ్రీ రాజేశ్వరీదేవి ఆలయం, పట్టణంలోని అంజనాద్రీ దేవాలయంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని కన్యక పరమేశ్వరాలయం, నల్లగొండ చౌరస్తాలోని రాంతడాక్, భువనగిరి ఖిలా కింది భాగంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో అన్నదానం నిర్వహించారు.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా శ్రీ రామనవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొల్లూరు గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన వేడుకలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పాల్గొని స్వామి వా రికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మిప్రసాద్‌రెడ్డి, లావణ్య, వడ్ల నవ్యశోభన్‌బాబు. పుట్టమల్లేషం, శ్రీపాల్ రెడ్డి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మైలార్‌గూడెంలో నిర్వహించిన వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, కానుగు కవిత బాలరాజ్ గౌడ్, వంటేరు సువర్ణ, బీమగాని రాములు, కుండె పద్మ, మొగిలిపాక తిరుమల రమేష్, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం సీతారాముల కల్యాణ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, వెల్లంకిలో చేనేత సహకారసంఘం వారు స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. వేడుకల్లో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, బోడుప్పల్ కార్పోరేటర్ మహేశ్వరి కృపాసాగర్, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సింహారెడ్డి, ముత్యాల సుజాత, యాదాసు కవిత, మెట్టు మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, కడమంచి సద్య, పోలగోని అండాలు, ఎంపీటీసీలు బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పారిజాత లవనం ఉపేందర్, రాపోలు స్వామి, వెంకటేశం, కోట సుధాకర్, చల్ల అనిత సత్యప్రకాష్, అప్పం రామేశ్వరం, శివాజీయూత్ సభ్యులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారామాలయంలో నిర్వహించిన వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పట్టు వస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పించారు. వర్కట్ పెల్లిలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణానికి రూ. లక్ష విరాళం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, విద్యా సాగర్ రెడ్డి పాల్గొన్నారు. పహిల్వాన్‌పురంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు, భట్టుగూడెం, రుద్రవెల్లి, బీబీనగర్, గూడూరు, రాఘవాపురం, నెమురగొముల, జమీలాపేట గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీబీనగర్‌లో వేణుగోపాల స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతోపాటు గట్టుసింగారం , అజీంపేట, చొల్లరామారం గ్రామాల్లోని రామాలయాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో జలగామ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా గురువారం రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సర్పంచ్‌లు వడ్లకొండ అరుణ ఆనంద్ చారి, నాగినేనిపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, కొండోజు ఆంజనేయులు, సంగిశెట్టి వెంకటేష్, మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, కట్టా రాజు గౌడ్, మహదేవుని రాజు, రాంపల్లి మహేష్ గౌడ్, మేడబోయిన గణేష్, సుర్వీ గోవింద్ గౌడ్, యాంజాల కళ, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి, యాదమ్మ, బోయినిలత నర్సింహ, శ్రీహరి నాయక్, మచ్చ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. శివారెడ్డిగూడెంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అమృతధర్మారెడ్డి, నారి రాజేందర్, దేవేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. పెద్దగూడెంలో మాద్గుల యాదిరెడ్డి, భారతమ్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ పద్మారెడ్డి, పక్కీరు మల్లారెడ్డి పాల్గొన్నారు. కనుముకులలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి, పోచంపల్లి పట్టణకేంద్రంలోని భద్రావతి కాలనీలో నిర్వహించిన కల్యాణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్ మధు పాల్గొన్నారు. జిబ్లక్‌పల్లిలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి , మార్కండేశ్వర స్వామి దేవాలయం, వంకమామిడి, గౌస్‌కొండ, జూలూరు, కప్రాయిపల్లిల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజకోటలో రాజ వంశీకులు రాజా వజ్రేందర్ రావు ఆధ్వర్యంలో, అభయాంజనేయ స్వామి, శ్రీ రామకృష్ణసాయి మందిరంలో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం, రాచకొండ, జనగాం, పుట్టపాక, వావిళ్లపల్లి, లచ్చమ్మగూడెం, సర్వేల్, గుడిమల్కాపురం గ్రామాల్లో గురువారం సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ వేర్వేరుగా పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం, గుండాల, సీతారాంపురం, మాసాన్‌పల్లి గ్రామాల్లో గురువారం శ్రీ రామనవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, జె.భిక్షమయ్య, రాంరెడ్డి, మాధవి, ఎంపీటీసీలు కొర్న నరేష్, అనితారవికుమార్, దశరథ గుప్తా, సాయి, మల్లేష్, లింగస్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, ఆరెగూడెం గ్రామాల్లో జరిగిన కల్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్, సింగిల్‌విండో, గ్రంథాలయ చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు రావుల మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శంకర్, లక్ష్మణ్‌రావు, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని శ్రీరాముల వారి గుట్టపైన సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని గురువారం నిర్వహించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గుడవరకు సాగర్, టీఆర్ఎస్ నాయకుడు గట్టు నిఖిల్ ,వైయస్ఆర్ సీపీ నాయకుడు పడాల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి వంశస్తులు ప్రసాద్‌రావు, రమణాకర్‌రావు, శ్రీనివాస్‌రావు, ఆనంద్‌కుమార్, సాయిరఘువరన్, రాము, విరాట్ శ్రీమాన్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఆంజనేయ స్వామి, ధర్మాపురం, బుజిలాపురం, కొండగడప, పాటిమట్ల, దాచారం, పొడిచేడు, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో సీతారాముల కల్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. ధర్మాపురంలో జరిగిన కల్యాణోత్సవంలో ఎస్ఐ వంగాల జానకిరాంరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో తాదూరి అనంతరెడ్డి, యశ్వంత్ చారి, వర్రె రాములు, నంది కృష్ణారెడ్డి, అంబటి కనకయ్య, మదనాచారి, గోవర్ధన్‌రెడ్డి, నల్ల మధు, శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మరిపెల్లి యాదయ్య, పేలపూడి మధు, అండెం రజిత, మల్లేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మేఘారెడ్డి, సోమయ్య, బద్దం రామనర్సింహ్మారెడ్డి, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మురారిశెట్టి కిషన్, జహంగీర్, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి పాల్గొన్నారు. పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పలయ్య యాదవ్, నార్సింహారెడ్డి, రమేష్ గౌడ్, మాదవి మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



మోటకొండూర్: చందేపల్లిలో..



వలిగొండ : సంగం రామాలయంలో



సంస్థాన్ నారాయణపురంలో..



ఆత్మకూరు(ఎం): కల్యాణంలో పాల్గొన్న భక్తులు



గుండాల : కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



చౌటుప్పల్: లింగోజిగూడెంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



బీబీనగర్ : స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



అడ్డగూడూరు : గట్టుసింగారంలో..

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

రామన్నపేట : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాకి ఎదగాలని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తిరుగుల మమత మల్లికార్జున్ అన్నారు. బుధవారం రాత్రి జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలన్నారు. పిల్లలకు తల్లితండ్రులే మొదటి గురువులని, చిన్నతనంలోనే కుటుంబ విలువలు నేర్పాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు ఆస్మా, ఐతరాజు శ్రీనివాస్, స్వామి, శ్రీనివాస్, నవీన్, సంతోష్,ప్రవీన్, అశ్విని, సుధారాణి, సునీత, శాంతి, ధనలక్ష్మీ, మమత, రజిత, సాహితీ, పారిజాత, లావణ్య, మంజుల, విజయ, భార్గవి, అనిత, గాయత్రీ, రాజేశ్వరి, మమత తదితరులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

- జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ

తుర్కపల్లి: తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే అని జెడ్పీ వైస్ చైర్మన్ ధానవత్ బీకూ నాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని దయ్యబండ తండాలో రూ. 3లక్షలతో నిర్మించతల పెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. గతంలో తండాలకు రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడేవారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ తండాలను అభివృద్ధి చేశారన్నారు. తండాల్లో అంతర్గత రోడ్లు, తాగునీటికి ఇబ్బందులు లేకుండాపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితశ్రీనివాస్, ఉపసర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, రామ్ నాయక్, మహేందర్‌నాయక్, గణేశ్, హరిలాల్, బాలయ్య పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేలిన ట్రాన్స్‌ఫార్మర్.. తప్పిన ముప్పు



పేలిన ట్రాన్స్‌ఫార్మర్

సంస్థాన్ నారాయణపురం : మండల పరిధిలోని వెంకబావితండాలో గురువారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఘటనా ప్రాంతంలో ఎవ్వరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. దగ్గరలో ఉన్న ఇంటి గోడలపై ఆయిల్ పడినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. సర్పంచ్ పాండురంగం స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సర్సాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

రాజాపేట : మండలంలోని సర్సాపురం గ్రామంలో రూ.15లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను గురువారం సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మానిక నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, నిర్మాల, పద్మ, గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, రామిడి మోహన్‌రెడ్డి, నాగిర్తి జనార్దన్‌రెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఆలయ ఈఓ చిట్టెడి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ఆందోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గిర్కటి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరల్లోనే అధిక పోషకాలు



అవగాహన కల్పిస్తున్న ధనలక్ష్మి

ఆత్మకూరు(ఎం): ఆకుకూరల్లోనే అధిక పోషకాలు ఉంటాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్త ధనలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని రహీంఖాన్‌పేటలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషక వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు మంగమ్మ, మమత, ఆశ కార్యకర్తలు కావ్య, జయమ్మ, వీబీకేలు జయమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రాజాపేట : చెక్కులు అందజేస్తున్న నాయకులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బబ్బూరి చంద్రకళకు రూ. 60వేలు, ఎలగందుల సత్యనారాయనకు రూ. 40వేలు, బీమగాని లక్ష్మీకి రూ. 45వేలు, కల్లూరి ఉపేందర్‌రెడ్డికి రూ. 60వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, యూత్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, కటుకం స్వామి, సర్పంచ్ శ్రవణ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు కొండం రాజు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు మాతృవియోగం

భువనగిరిటౌన్ : అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తల్లి లక్ష్మి బుధవారం రాత్రి కొంపెల్లిలో మృతి చెందింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకంట్ల జగదీశ్ రెడ్డి గురువారం లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి